# జీవితం రంగుల స్వప్నం

– మా. శ్రీ. రాజు

సునీల్ కుమార్ ఓ సుందర భవనం ముందు ఆగింది.

ఆ సుందర భవనం అతనికి సుందర స్వప్నాల ఫలం-అతని స్వయం కృషికి ప్రతిరూపం.

సునీల్ కుమార్ ఫస్టుక్లాస్ గోల్డు మెడలిస్టు విద్యార్థి. అతని ప్రతిభకి ప్రజ్ఞకి గుర్తింపా అన్నట్లు వెంటనే లభించింది ఓ పెద్దవుద్యోగం.

వేలకి వేలు జీతం.

చీకు చింతా లేని జీవితం.

ఆహ్వానిస్తున్నట్లుగా గార్డెన్‌లోని రకరకాల పూలమొక్కలు ఆప్యాయంగా తల ఊపుతున్నాయి.

స్కూటర్‌కి స్టాండు వేసాడు సునీల్ కుమార్.

స్వీటువి, మల్లెపువ్వుల పొట్లాన్ని చేతిలోకి తీసుకున్నాడు.

మొదటి మెట్టుపై పాదం పెట్టబోతూ ఎందుకో తలెత్తి చూశాడు.

రెండు చేతులు చాచి ఆహ్వానిస్తూ, చిరునవ్వుతో చక చకా మెట్లు దిగి వస్తుంది సునీల్ కుమార్ భార్య ప్రభా[illegible].

అడుగు ముందుకి వేయబోతున్న అతను – అడుగు వెనక్కి తీసుకొని, అద్భుతమైన ఆమె సౌందర్యాన్ని అలాగే చూస్తూ, తన్మయత్వంతో అక్కడే నిలుచున్నాడు.

అప్పుడే తలస్నానం చేసిందేమో – ఆమె పొడవైన నల్లని శిరోజాలు పున్నమి చంద్రుడి లాంటి ఆమె నగుమోముపై నీలి మేఘాల్లా కమ్ముతూ, నెమలిపించంలా నయనానందకరంగా నాట్యం చేస్తున్నాయి.

ఆమె ఎత్తైన వక్ష సంపదపై పైట నిలవకుండా జారిపోతూ సున్నితమైన ఆమె సుందర మోముని సేదతీర్చటానికి కాబోలు వింజామరై విసురుతుంది.

సన్నని నడుము.
చక్కని నాభి.
బలిసిన తొడలు.
పొంగిన వక్షోజాలు.
ఎత్తైన పిరుదులు.
గుండ్రటి భుజాలు.
నల్లని నయనాలు.
ఎర్రని పెదాలు.

పుష్కలమైన అందాలతో పుష్టికర మైన దేహం.

అంతా అస్పష్టంగా ఆ అతి పల్చని బట్టల్లోనుంచి అన్నీ బట్టబయలు అవుతు న్నాయి,

అతను చేతులు కట్టుకొని, అక్కడే నిల్చుండిపోయి, ఆమె అద్భుత సౌంద ర్యాన్ని తనివి తీరా తన్మయత్వంతో అలాగే చూస్తున్నాడు.

దివి నుంచి భువికి దేవకన్యలా దిగి వస్తున్న ఆమె హఠాత్తుగా ఆగి పోయింది.

ఆ రాజహంస అడుగులు అక్కడే ఆగిపోయాయి.

అతను ఉలిక్కిపడ్డాడు. "ఆగి పోయావేః"

"ఊఁహూ.... నేను రాను. మీరు రారు కాని..." చేతులు కట్టుకొని బుంగ మూతి పెట్టింది.

ఆ అభినయం అతడ్ని ముగ్ధుడ్ని చేసింది.

పరుగు పరుగున ఆమె దగ్గరికి పరుగెత్తాడు.

ఆమె చిరునవ్వుతో రెండుచేతులు చాచింది.

అతను విసురుగా వెళ్ళి ఆమె కౌగిలి లోకి చేరుకున్నాడు.

ఆ విసురుకి అతని బలమైన ఛాతీ ఆమె వక్షోజాలని గట్టిగా కుమ్మేసింది.

ఆమె మత్తుగా "అబ్బా" అంది.

అతను ఆమె ముఖంలో ముఖంపెట్టి "ఏమిటిః" అన్నాడు.

"ఛీ... పోడు..." ఆమె సిగ్గుతో ముఖాన్ని రెండుచేతుల్లో దాచుకుంది.

ఆమె పొడవైన సున్నితమైన వ్రేళ్ళని తని చేతి వేళ్ళతో వాటిపై అతను ముద్దు పెట్టుకోబోయాడు.

ఆమె హఠాత్తుగా తన ముఖంమీది రెండుచేతులుతీసేసింది.

అంతే ఆమెచేతివ్రేళ్ళమీదపడాల్సిన అతనివేడిముద్దుఆమె పెదాలపైపడింది,

"ఏయ్....దొంగ...." చిరునవ్వుతో ఆమెముఖాన్నీ ప్రక్కకుత్రిప్పుకొనిచేత్తో పెదవుల్ని తుడుచుకుంది.

అతను తన చేతులతోఆమెముఖాన్ని బంధించిఇటుత్రిప్పుకొని ఆమె కళ్ళల్లో కళ్ళుపెట్టి "ప్లీజ్ ....ఒక్కసారి"

"ఏమిటిః" ఆమె చిరుకోపంఅభి నయిస్తూఅంది

"ఒక్క ముద్దు"

"మీకు వేళాపాళాలేకపోతేసరి. ఇది ఇల్లుకాదు రోడ్డు.అవ్వ....అటుచూడండి అందరూమనవైపుఎలా చూస్తున్నారో

"నీ అద్భుత సౌందర్యం నన్ను పిచ్చివాడినిచేసి రోడ్డే ఇల్లుగామార్చిం ది మరి"

"మారుస్తుంది మారుస్తుంది.పదండి" భర్తచేయిపట్టుకొని పైకిలాక్కెళ్ళ సాగింది స్వరూపారాణి.

అతను ఆమె నడుంచుట్టూచేయి వేశాడు. అతని చేతివ్రేళ్ళుఆమె సన్నని నడుముని వీణలా మీటుతున్నాయి.

ఆమెకు చక్కలిగింతలు అవుతుంది కాబోలు-ఆమె మెలికలు తిరుగుతూ

కిలకిలా నవ్వుతుంది.

ఆమె నవ్వుతుంటే ఆమె సౌంద ర్యం ద్విగుణీకృతమవుతూ దేదీప్య మానంగా వెలుగుతోంది.

అతను మంత్రముగ్ధుడయి మోహా పారవశ్యంతో ఆమెవైపే చూస్తూ చిరు నవ్వుతో ముందుకు నడుస్తున్నాడు

ఇద్దరూ బెడ్ రూంలోకి ప్రవేశించారు.

ఇక అతను ఆగలేకపోయాడు. ఆమెను ఎత్తుకొని మంచంమీద పడే శాడు.

ఆమె నడుం కలుక్కుమంది "అబ్బా ....." అని మూలుగుతూ ఆమె నడుంపట్టు కొని మంచంమీద కూర్చుంది.

అతను లోపల తలుపు గడియపెట్టాడు,

ఆమె అదిరిపడి గభాల్న మంచం దిగింది, "అయ్యో....ఇదేమిటండీ మీకు వేళాపాళా లేకపోతేసరి. ఇప్పుడు టైం ఎంతఅయ్యిందిఅనుకుంటున్నారు?"

"ఎంతన్నాకాని - నాకు అనవ సరం" అతను తలుపు గడియపెట్టి ఇటు తిరిగి ఆమెను గట్టిగా కౌగి లించుకొని ఆమె వళ్ళంతా ముద్దు లతో ముంచెత్తాడు.

"ప్లీజ్ నా మాట వినండి. మీకు దండం పెడతాను మీరు ఇంకా స్నానం చేయలేదు. ఎవరూ భోంచేయలేదు. పిల్ల లిద్దరు చదువుకొంటూ మేలుకొనే వున్నారు.

ఆ మాటతో అతనికే అంతులేని

# "మనిషి"

తోటివాడికి
అన్యాయం జరిగితే
అయ్యోపాపం అంటాడు
పచ్చగా జీవిస్తుంటే
పళ్ళు కొరుకుతాడు

# "స్త్రీ"

పుట్టింనింట
మల్లెమొగ్గలా
వికసిస్తుంది
మెట్టినింట
హారతి కర్పూరంలా
కరుగుతుంది

# "తత్వం"

నీటిని కదలి కవ్విస్తే
అలగా ఎగిసిపడుతుంది
కదలిపై నీరు అలిగితే
ఉప్పెనగా ఉప్పొంగుతుంది

- బొల్లిముంత
వెంకటరమణారావు

నీరసం ముంచుకొచ్చింది. "అబ్బా.... అంతేనంటావా?.

"ప్లీజ్...నా మాట వినండీ". అతని గడ్డం పట్టుకొని బ్రతిమిలాడింది.

"సరే దేవిగారి ఆజ్ఞ...." అతను పై వూడదీసుకొని షర్టుగుండీలు తీయబోయాడు.

ఆమె చిరునవ్వుతో దగ్గరకొచ్చి అతని షర్టు గుండీలు తీయసాగింది.

అతను ప్రేమగా ఆమె కళ్ళల్లోకే చూస్తున్నాడు,

ఆమె అతని షర్టు విప్పింది.

అతను ఆమె తలని దగ్గరకి తీసుకొని ఆమె నుదుటిమీద ప్రేమతో ముద్దు పెట్టుకున్నాడు.

ఆమె అంతులేని ప్రేమతో అతని విశాలమైన ఛాతిమీద ముద్దుపెట్టుతుంది.

అంతే. అతనిలో అగ్ని మళ్ళీ రగిలింది. ఆమెని గట్టిగాకౌగలించుకున్నాడు.

ఆమె అదిరిపడింది. "అయ్యో.... ఆగండి...." అతని చేతులు బలవంతంగా విడిపించుకుంది.

అతనికి మళ్ళీ అంతులేని నీరసం వచ్చింది."కర్మ...." అతను బాధగా చేత్తో నుదుటిమీద కొట్టుకొని కోపాన్ని అభినయించాడు.

ఆమె నాలుక వెళ్ళబెట్టి వెక్కిరిస్తూ బాత్ రూమ్ వైపు వెళ్ళింది.

అతను బుంగమూతి పెట్టుకొని ప్యాంటువిప్పి లుంగీకట్టుకున్నాడు.

"ఏమండీ బాత్ రూమ్ లో అన్నీసిద్దం చేశాను. రావచ్చు". ఆమె లోపల్నుంచి కేకపెట్టింది.

అతను కోపాన్ని అభినయిస్తూ ఇంతింతేసి అడుగులతో చిందులు తొక్కుతూ బాత్ రూమ్ వైపు బయల్దేరాడు.

"ఏమండోయ్ కోపంతో విసవిసా పోతున్నారు. చిన్నగా నడవండి. బాత్ రూమ్ లో కాలుజారుతుంది." అనోటికి చేయి అడ్డంపెట్టుకొని వస్తున్న మెనవ్వుని ఆపుకుంటూ వంటగదిలోనుంచి గట్టిగా కేకపెట్టింది.

మొన్న ఇలాగే విస విసాపోతూ జర్రున జారిపడిన సంగతి అతనికి గుర్తొచ్చింది. అంతే. అతని కోపం టక్కున దిగిపోయింది.

పిల్లిలాగా చిన్నగా అడుగులువేస్తూ బాత్ రూమ్ లోకి వెళ్ళాడు.

అతను వచ్చేలోగా ఆహారపదార్థాలన్నీ ఆమె టేబుల్ మీద అమర్చింది.

అతను స్నానం పూర్తి కానిచ్చుకొని వచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

అంతలో రత్నాల్లాంటి వారిద్దరు పాపలు "డాడీ...." అంటూ పరుగున దగ్గరకొచ్చారు.

అతను ప్రేమగా వారిని దగ్గరకుతీసుకున్నాడు.

వారు వచ్చీరావటముతోనే అతని చెరో చెంపమీద ప్రేమతో ముద్దు పెట్టుకొని ఏవరి కుర్చీలలోవారు భోజనానికికూర్చున్నారు.

కన్నుల పండువుగావున్న ఆదృశ్యాన్ని ఆమె చిరునవ్వుతోచూస్తూ అంద

తికి భోజనాలు వడ్డించింది.

కిలకిలా నవ్వులతో, గలగలా మాట లతో భోజనం ముగించారు.

పిల్లలిద్దరూ ఎవరిరూమ్‌లలోకి వారు వెళ్ళిపడుకున్నారు.

అది జనవరినెల.

చలిచలిగా వుంది.

ఒళ్ళంతా గజగజా వణుకుతోంది.

ఎదో తియ్యని స్పర్శ, ఏదో వెచ్చని సుఖం కావాలి.

అతను మంచమ్మీదకూర్చుని చేతులు కట్టుకుని వణికిపోతూ ఆమె కోసమే ఎదురుచూస్తున్నాడు.

ఒక నిమిషం—

రెండు నిమిషాలు—

మూడు నిమిషాలు—

ప్రాణం పోతున్నట్లుగావుంది.

క్షణమొకయుగములావుంది.

అంతులేని అసహనంతో వణికిపోతు న్నాడు.

అంతలో మల్లెపూవుల మత్తైనవాసన ఆగదిలోకి కెరటంలా వచ్చింది.

ఏవో సుగంధద్రవ్యాల కమ్మనివాసన అతన్ని గట్టిగా కౌగలించుకుంది.

అతను ఉక్కిరిబిక్కిరయ్యాడు. ఇక ఆగలేక ఆత్రముగా మంచం దిగాడు.

ఆమె లోపలికి ప్రవేశించినది.

తెల్లని చీర- మల్లెపువ్వులు-చక్కని ముస్తాబు-

అన్నిటినీ మించి ఆమె అద్భుత సౌంద ర్యం— అన్నిటికన్నా మిన్న అయిన ఆమె ఆత్మీయపు చిరునవ్వు

అతను మంత్ర ముగ్ధుడై మోహ పర వశంతో అలాగే చూస్తున్నాడు,

దివి నుంచి భువికి దిగి వచ్చిన దేవకన్యలా వుంది.

అప్సరసలా అడుగు ముందుకు వేసింది

మహాలక్ష్మిలా ముందుకొచ్చినిల్చింది

ఆమె పెదవులు అదురుతున్నాయి.

ఆమె ముక్కుపుటాల్లోంచి వేడి గాలులు వీస్తున్నాయి.

ఆమె చేతిలోని పాలగ్లాసు వణుకు తుంది.

అంతులేని సిగ్గుతో తల వంచుకుని అలాగే నిల్చుంది.

అతని చేయి ఆమె బుజంపై పడింది

ఆమె ఒళ్ళు జల్లుమంది.

వెయ్యి వీణలు మీటినట్లుగా వుంది.

అంతులేని విద్యుత్ ఆమెను అవ హించినట్లుగా అన్పించింది

తల వంచుకొని నిల్చున్న ఆమె— మూసుకున్న తన విశాల కనురెప్పల్ని చిన్నగా పైకి ఎత్తి అతన్ని ఓరగా చూచింది

అతను అంతులేని ఆకలితో వున్న వాడిలా ఆమెను అమాంతం నమిలిమింగే సాలా ఆశగా చూస్తున్నాడు. కోరికతో అతని పైపంటి క్రింద క్రింద పెదవి నలిగిపోతోంది.

"ఏమిటా చూపు? ముందు పాలు త్రాగండి" వస్తున్న నవ్వుని ఆపుకొంటూ చిన్నగా అంది.

ఆ మాటతో అతను ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాడు. చిన్నగా

ఆమెను సమీపించి ఆమె భుజాలపై చేతులు వేసాడు "ఏపాలు?...."

"ఏయ్ చిలిపి....ఈ పాలు...."ఆమె ఒక చేత్తో పాలగ్లాసు చూపిస్తూ మరో చేత్తో అతని ముక్కుపిండింది కొంటెగా

"అబ్బా .. ఆవేతాగుతాలేవదులు...."

అతను బలంతంగా ఆమె చేతి పట్టు వదిలించుకుని చేత్తో ముక్కు రుద్దు కున్నాడు.

ఆమె కిల కిలా నవ్వింది.

అతను చిరునవ్వుతో ఆమె పైపు చూస్తూ పాలగ్లాసు అందుకొని గటగటా సగం త్రాగేసి ఆమె కిచ్చాడు.

ఆమె కూడా మిగిలిన ఆ సగం పాలు త్రాగేసి గ్లాసు స్టూలుమీద పెట్టింది.

అతను ఆమె వెనకగా వెళ్ళి ఆమెని గట్టిగా పెనవేసుకోబోయాడు.

ఆమె ఇటుతిరిగింది.

"ఒక్క నిముషం"

"మళ్ళీ ఏం వచ్చింది?"

ఆమె చిరునవ్వుతో వెళ్ళి తలుపు గడయపెట్టి దగ్గరకొచ్చి చేతులుకట్టుకొని నిల్చుంది.

"ఇహ మీ ఇష్టం"

ఇక అతను ఆగలేకపోయాడు. ఆమెను అమాంతం ఎత్తుకెళ్ళి మంచంమీద పడేసి ఆమెను గట్టిగా పెనవేసుకున్నాడు

ఇద్దరి పెదవులు కలుసుకున్నాయి.

ఇద్దరి కళ్లు ఏవో ఊసులాడుకు న్నాయి.

ఇద్దరిచేతులు ఎక్కడెక్కడికో పాకు తున్నాయి.

ఒకరినొకరు ముద్దులతోముంచేసుకుం టున్నారు.

అతనిచెయ్యి ఆమెవంటిమీద బట్టలు లాగేసింది.

ఆమె సిగ్గుతో ముడుచుకొని పడు కొంది. "ఛీ....పాడు....లైటు తీయండి"

"ఉహూ....లైటువుండాలి" అతనుకూడా అతని ఒంటిమీద బట్టలు తీసేశాడు.

అంతే ఆగదిలోచలిమాయమయింది

వెచ్చవెచ్చగా వుంది.

కమ్మకమ్మగా వుంది.

తియ్యతియ్యగా వుంది.

"అబ్బా....ఎంత తియ్యటి సుఖం! సృష్టిలోనే ఇంతమధురమైనది మరొకటి లేనేలేదేమో?.... మూర్ఖులు సౌంద ర్యం ఎక్కడో వుందని చెట్లు, పుట్టలు, గుట్టలు, కొండలు, చెరువులు,కోలనులు గుడులు, గోపురాలు, శిలలు, శిల్పాలు, పువ్వుకాయలు, నదులు, సముద్రాలు, సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు ఇంకా ఎక్కడెక్కడో వుందనిపిచ్చి పిచ్చిగా తిరుగుతుంటారు. కాని నాకునిజ మైన సౌందర్యం స్త్రీమూర్తిలోనే కనిపి స్తుంది. దర్శించగలిగే శక్తి వుండాలి గాని పర్రికృతిలోని ప్రతిసౌందర్యపుపర మాణువు స్త్రీమూర్తిని ప్రత్యక్షంగా దర్శించవచ్చు" అన్నాడు సునీల్‌కుమార్ స్వరూపారాణి పెదవుల్లోని అమృతాన్ని జుర్రేస్తూ.

* * *

ఏదో కుడుతున్నట్లుగా అన్పించేసరికి

ఉలిక్కిపడి లేచాడు సుశీల్‌శంకర్—

ఎదురుగా యెర్రతేలు.

గుండె ఆగినంత పనయింది.

ప్రక్కనే వున్న పుస్తకం తీసుకొని దాన్ని క్రిందకు నెట్టాడు.

చుట్టూ చూశాడు.

అంతా అయోమయంగా వుంది.

కళ్ళు నులుముకొని మరీ చూశాడు.

భయంకరమైన చలి గజగజా వణికిస్తుంది. వేళ్ళు కొంగర్లు పోతున్నాయి.

అక్కడ సుందర భవనం లేదు.

అతను వేసుకొచ్చిన స్కూటర్ లేదు.

అందమైన గార్డెన్ లేదు.

అందులోని పూలమొక్కలు లేవు.

స్వరూపారాణి లేదు.

ఆమె చిరునవ్వు లేదు.

ఆమె అందించిన వెచ్చని సుఖం లేదు—

రత్నాల్లాంటి ఇద్దరు పిల్లలు లేరు.

అంతా భ్రమ—

అంతా మాయ—

అంతా కల.

ఒకసారి తనకేసి చూసుచున్నాడు. చినిగిన చొక్కా— మాసిన ప్యాంటు.

బాధగా గడ్డాన్ని తడుముకున్నాడు. ఒత్తుగా పెరిగిన గడ్డం గట్టిగా గుచ్చుకుంది.

నిరాశతో పొట్టని రుద్దుకున్నాడు లోపల పేగులు ఆకలితో భయంకరంగా అరుస్తున్నాయి.

నీరసంతో కళ్లు మూతలు పడుతున్నాయి. అతను మూగగా రోదిస్తూ మౌనంగా మళ్ళీ ఆ పుట్‌పాత్ మీద పడుకున్నాడు.

వీధిలైట్లు వుందామా పోదామా అన్నట్లు గుడ్డిగా వెలుగుతున్నాయి.

ఎవర్నో పంపించటానికి కాబోలు దూరంగా ఓ కుక్క మోర ఎత్తి ఏడుస్తుంది.

పడుకున్న అతను తల త్రిప్పి ప్రక్కకు చూశాడు. అతనికి "గోల్డు మెడల్" సంపాదించి పెట్టిన సర్టిఫికెట్లు అతడి గుండెల దగ్గరే వున్నాయి.

వాటిని చూస్తూ అతను అడిగాడు "నాకు ఉద్యోగం ఎప్పుడు వస్తుంది?"

అతడు అడిగిన ప్రశ్నకి ఫస్టుక్లాస్ తెచ్చిపెట్టిన అతని సర్టిఫికెట్లు అతడ్ని చూసి ఫక్కున నవ్వాయి. ★

